క్లుప్తంగా

నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

సైదాబాద్‌: చెట్లకొమ్మల తొలగింపు, విద్యుత్‌ మరమ్మతు పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆస్మాన్‌గఢ్‌ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఎస్‌బీహెచ్‌ ఆఫీసర్స్‌ కాలనీ, న్యూహనుమాన్‌ టెంపుల్‌, భవానీ నగర్‌, ద్వారకాపురి, ప్రతాప్‌ నగర్‌. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు అక్బర్‌బాగ్‌, పల్టన్‌ చౌరస్తా, దయానంద్‌నగర్‌, ఆనంద్‌ నగర్‌, మలక్‌పేట పరిసర ప్రాంతాలు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఎస్‌ఆర్‌టీ కాలనీ, గాంధీ కాపుత్లా, మార్నింగ్‌ స్టార్‌, కమ్యూనిటీ హాల్‌, టెంపుల్‌ పీటీ, అజ్మత్‌ నగర్‌నాలా, ఇమాంబడి నాలా. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వహీద్‌కాలనీ, ఆర్వాద్‌ గ్రౌండ్‌, ఇస్లామియా కాలేజ్‌, లబ్బైక్‌ హోటల్‌, సయ్యద్‌ గౌస్‌ పీటీ, ఖలీద్‌ సౌండ్‌ పరిసర ప్రాంతాలు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అజాద్‌ పార్క్‌, గంగం బౌలి, అజారియా మజీద్‌, ఇండియా ఫంక్షన్‌ హాల్‌ పరిసర ప్రాంతాలు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెయిన బజార్‌, శ్రీనగర్‌ కాలనీ, నెహ్రూ నగర్‌, మస్కతీ డైరీ ఫాం, వివేకానంద స్కూల్‌, దరాబ్‌ జంగ్‌ కాలనీ, కార్నర్‌ టీ పాయింట్‌. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెయిన్‌ బజార్‌ చమన్‌, కార్నర్‌ టీ పాయింట్‌, మస్కతీ పార్క్‌, మినాజ్‌ బేకరీ, గౌస్‌ డెయిరీ, డెక్కన్‌ ఫంక్షన్‌హాల్‌, మొగల్‌ టీ పాయింట్‌, కుమారవాడీ, జ్యోతీబాగ్‌, రజానగర్‌. సాయంత్రం 4 గంటల నుంచి 5:30 వరకు నెహ్రూనగర్‌, మస్కతి పార్క్‌, రెయిన్‌బజార్‌ గ్రౌండ్‌, కార్నర్‌ టీ పాయింట్‌ పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మన్సూరాబాద్‌: హయత్‌నగర్‌ పరిధిలోని వీరన్నగుట్టబస్తీలోని పోచమ్మ దేవాలయ నిర్మాణానికి బీఆర్‌ఎస్‌ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి రూ. 20 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నానన్నారు.

డీసీకి వీడ్కోలు



డీసీ జయంత్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

మలక్‌పేట: జీహెచ్‌ఎంసీ సర్కిల్‌–6 మలక్‌పేట డిప్యూటీ కమిషనర్‌ జయంత్‌ ఖైరతాబాద్‌ సర్కిల్‌కుబదిలీ అయ్యారు. ఖైరతాబాద్‌ జోన్‌ జాయింట్‌ కమిషనర్‌గా విధులు నిర్వహించిన ఎంకేఐ అలీ మలక్‌పేట సర్కిల్‌ డీసీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఉద్యోగులు డీసీ జయంత్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీలు షాబుద్దీన్‌, ఎస్‌ఎస్‌ ఠాగూర్‌, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు లేని ఇళ్లకు నోటీసులు



డీజీఎం హష్మత్‌అలీ

చాదర్‌ఘాట్‌: జలమండలి ఎండీ ఆదేశాల మేరకు మలక్‌పేట జలమండలి సబ్‌ డివిజన్‌–1లో ఇంకుడు గుంతలు లేని గృహాలకు నోటీసులు జారీ చేసినట్లు డీజీఎం హష్మత్‌ అలీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసారాంబాగ్‌, సైదాబాద్‌, ఓల్డ్‌మలక్‌పేట, ఆస్మాన్‌గఢ్‌ పరిధిలో 64 మందికి ఇంకుడు గుంతలు లేనట్లు గుర్తించి నోటీసులు జారీ చేశామన్నారు. వారికి నెల రోజుల సమయం ఇచ్చామని అప్పటి లోపు స్పందించకుంటే నల్లా కనెక్షన్‌ తొలగిస్తామన్నారు. మలక్‌పేట సబ్‌ డివిజన్‌–1 పరిధిలో దాదాపు 22500 నల్లా కనెక్షన్‌ ఉన్నాయని నల్లా బిల్లులు చెల్లించని వారి పై కూడా స్పెషల్‌ డ్రైవ్‌ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.


ఉరేసుకొని ఆత్మహత్యా యత్నం

కాపాడిన పోలీసులు

హస్తినాపురం: భార్యాభర్తల నడుమ జరిగిన గొడవతో ఓ వ్యక్తి ఆత్మహత్య యత్నానికి పాల్పడుతుండగా వనస్థలిపురం పోలీసులు సకాలంలో స్పందించి రక్షించారు. జడ్జెస్‌కాలనీలో ఉంటున్న దంపతులు బుధవారం గొడవ పడ్డారు. మనస్తాపం చెందిన భర్త వెంటనే గదిలోకి వెళ్లి గడియ పెట్టుకుని చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకునేందుకు ప్రయనిస్తుండగా అతడి భార్య 100కు డయల్‌ చేసింది. మన్సూరాబాద్‌ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న పోలీస్‌ కానిస్టేబుల్‌ వెంకటరమణ, హోంగార్డ్‌ గోపాల్‌ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని గడియను పగులగొట్టి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వ్యక్తిని కాపాడారు. సకాలంలో స్పందించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన వెంకటరమణ, గోపాల్‌లను వనస్థలిపురం సీఐ మహేశ్‌ అభినందించారు.

నాగోలు మూసీ సమీపంలో అక్రమంగా బోరు ద్వారా ట్యాంకర్‌లో నీరు నింపుతున్న దృశ్యం





నెంబర్‌ ప్లేట్లు లేకుండా వాటర్‌ ట్యాంకర్‌

యథేచ్ఛగా నీటి దందా

- ర్యాష్‌ డ్రైవింగ్‌తో మృత్యు శకటాలుగా వాటర్‌ ట్యాంకర్లు
- పట్టించుకోని రెవెన్యూ, ఆర్టీఓ అధికారులు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు

నాగోలు: నాగోలు డివిజన్‌ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అక్రమ నీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇందు కోసం భూగర్భ జలాలను జలగల్లా పీల్చేస్తున్నారు. స్థానికంగా ఉన్న పొలాల్లో అక్రమంగా పదుల సంఖ్యలో బోర్లు వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్ముకుంటున్నారు. ఎల్‌బీనగర్‌ పరిధి కొత్తపేట, చైతన్యపురి, ఆర్‌కేపురం, గడ్డిఅన్నారం, నాగోలు ఇతర ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్స్‌, హాస్పిటల్స్‌, ప్రైవేట్‌ హాస్టల్స్‌లో మంచినీటి ఎద్దడి కారణంగా ట్యాంకర్లకు డిమాండ్‌ పెరిగింది. నాగోలు, మన్సూరాబాద్‌, హయత్‌నగర్‌ సమీపంలో బోర్లువేసి అక్రమంగా నీటి తరలిస్తూ నీటి దందాను జోరుగా సాగిస్తున్నారు. ఇక్కడి తరలించే నీటి ట్యాంకర్లను రూ. 2000, నుంచి, రూ.2500 వరకు విక్రయిస్తున్నారు.

అనుమతులు లేకుండా బోర్ల తవ్వకాలు..

వివిధ ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లును వేస్తున్నారు. నీటి దందాను చేస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్న పాపన పోలేదు. కొత్తగా ఎవరైనా బోరు వేయ్యాలంటే అప్పనిసరిగా తహసీల్దార్‌ అనుమతి పొందాలి. కాలనీ నిబంధనలకు విరుద్ధంగా బోర్లు చేసి అక్రమంగా నీటి వ్యాపారం చేస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. రెవెన్యూ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేస్తే అప్పటికప్పుడు స్పందించి వారికి నామా మాత్రమే జారిమానాలు



గతంలో బీభత్సం సృష్టించిన వాటర్‌ ట్యాంకర్‌ (ఫైల్‌)

వేసి తమకు అందిన కాడి దండుకుంటున్నారు. రెవెన్యూ అధికారులను కనుసైగలతోనే అక్రమ నీటి వ్యాపారం జరుగుతుంది స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నీటి వ్యాపారంపై నిఘా ఉంచాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.

ర్యాష్‌ డ్రైవింగ్‌తో బీభత్సం

నాగోలు డివిజన్‌ పరిధిలోని జైపురికాలనీ, బ్లెండ్స్‌ కాలనీ ఇతర కాలనీల నుంచి రోజు వందలాది వాటర్‌ ట్యాంకర్లు సహదేవ్‌ సింగ్‌ నగర్‌ పరిసర ప్రాంతాల గడ్డి పొలాలు నుంచి నీటిని నింపుకొని నగరంలో వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో ట్యాంకర్లు డ్రైవర్ల వాహనలకుకు సరైన ఫిట్నెస్‌ సర్టిఫికెట్‌, నెంబర్‌ ప్లేటు లేకుండా నడుపుతున్నారు. ఈక్రమంలో జైపురికాలనీ, బండ్లగూడ, పరిసర ప్రాంతాల్లో ట్యాంకర్లతో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. గతంలో జైపురికాలనీ చౌరస్తా వాటర్‌ ట్యాంకర్‌ బీభత్సం సృష్టించి ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో మల్లికార్జున అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇలాంటి ప్రమాదాలు తరుచుగా జరుగుతున్న రెవెన్యూ ఆర్టీఓ అధికారులు స్పందించకపోవడంతో ట్యాంకర్లు డ్రైవర్లు, యజమానులు ఇష్టానుసారంగా నడుపుతున్నారు.

చర్యలు తీసుకోవాలి..



అనుమతులు లేకుండా వాటర్‌ ట్యాంకర్లను నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న ట్యాంకర్‌పై చర్యలు తీసుకోవాలి. కాలనీలో నుంచి రాకుండా దారి మళ్లించాలి. కాలనీలో రోడ్లు చిన్నగా ఉండడంతో ఒక్క దారిలో బస్సులు, వాటర్‌ ట్యాంకర్లు రావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకర్‌ డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్‌ చేస్తూ ప్రమాదాలు చేస్తున్నారు.

– శ్యామల యాదగిరి, జైపురికాలనీ

అభివృద్ధి పనుల పరిశీలన



రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్‌

చంపాపేట: చంపాపేట డివిజన్‌ పరిధిలోని వివిధ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్‌ వంగ మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఉదయ్‌నగర్‌, మాధవనగర్‌ కాలనీలో రూ.2 కోట్లతో ప్రారంభించిన సీసీ రోడ్ల పనులను బుధవారం ఆయన పసర్కిల్‌ ఏఈ సురేష్‌, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు హన్మంతరెడ్డి, అనసూయ, మణిపాల్‌రెడ్డి, రజిత, సాంబమూర్తి, అమరేందర్‌, రాంరెడ్డి, నవీన్‌తో కలిసి పరిశీలించారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న నవజీవన్‌రెడ్డి

హైకోర్టు కాలనీలో మంచినీటి పైప్‌లైన్‌..

వనస్థలిపురం: హయత్‌నగర్‌ డివిజన్‌ పరిధి హైకోర్టు కాలనీలో జరుగుతున్న మంచినీటి పైప్‌లైన్‌ పనులను బుధవారం కార్పొరేటర్‌ కళ్లెం నవజీవన్‌రెడ్డి పరిశీలించారు. పైపులైన్‌ నిర్మాణం జరుగుతున్న వీధిలో పూర్తి స్థాయిలో నిర్మాణం కోసం మరో 18 ఫీట్లు లైన్‌ను పొడిగించాలని స్థానికులు కార్పొరేటర్‌కు విజ్ఞప్తి చేయగా జలమండలి అధికారులతో మాట్లాడి పైపులైన్‌ పొడిగింపునకు కృషి చేస్తానన్నారు.

దేవాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

ఎల్‌బీనగర్‌: బోనాల పండగను పురస్కరించుకుని సరూర్‌నగర్‌ సర్కిల్‌ కార్యాలయంలో బుధవారం వివిధ విభాగాల అధికారులు, కార్పొరేటర్లతో డీసీ సుజాత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నాలా పూడికతీత, నీటి నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి పనులు చేపడుతున్నామన్నారు. భారీ వర్షాల సమయంలో అని విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బోనాలకు దేవాలయాల వద్ద భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ధాధా ధీరజ్‌రెడ్డి, బద్దం ప్రేమ్‌ మహేశ్వర్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్‌,



వివిధ అధికారులతో సమావేశమైన డీసీ సుజాత

ఆకుల శ్రీవాణి, ఈఈ శ్రీనివాస్‌, డీఈలు విజయ్‌ కుమార్‌, నవీన్‌కుమార్‌, సీఐలు సైదిరెడ్డి, వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

వరద కాలువ పనుల్లో నాణ్యత పాటించాలి



పనులను పరిశీలిస్తున్న కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్‌ ఆగమయ్యనగర్‌ కాలనీలో జరుగుతున్న వరద కాలువ పనులను బుధవారం కార్పొరేటర్‌ కొప్పుల నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోతట్టు ప్రాంతమైన ఆగమయ్యనగర్‌ వరద ముంపునకు గురికాకుండ వరదకాలువ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. విజయవాడ జాతీయ రహదారి అవతల వైపు నుంచి వచ్చే వరద నీరు కాలనీని ముంచెత్తుతుందని తెలపారు. వరదకాలువ పనుల్లో నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్‌, యాదయ్య, వెంకట్రామ్‌రెడ్డి, వెంకటచారి, వెంకటయ్య, సుజాత, వసుధ, ఆంజనేయులు, శ్రీరాములు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

చైతన్యపురి: పీఅండ్‌టీ కాలనీ మీసేవ నుంచి చౌరస్తా వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం గడ్డిఅన్నారం కార్పొరేటర్‌ బద్దం ప్రేమ్‌ మహేశ్వర్‌రెడ్డి శంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా కాలంగా రోడ్డు సక్రమంగా లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని నూతనంగా నిర్మిచబోయే రహదారితో సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. ఇళ్ల ముందు ఉన్న ర్యాంపులు తొలగించాల్సిన అవసరం ఉందని కాలనీవాసులు ఇందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అశోక్‌, ప్రశాంత్‌, సుధీర్‌. స్థానిక నాయకులు శివరామ్‌, గిరిష్‌, వినయ్‌, టింకు తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలకు పరిష్కారం



పారిశుద్ధ్య కార్మికులతో కార్పొరేటర్‌ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్‌: డివిజన్‌లోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని బీఎన్‌రెడ్డినగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. శ్రీపురం కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు బుధవారం ఆయన కాలనీలో పర్యటించగా పేరుకుపోతున్న చెత్తతో ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్‌ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి చెత్త తరలించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పద్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ముత్యం రావు, చంద్రయ్య, నారాయణరెడ్డి, విఠల్‌రెడ్డి, సికిందర్‌ రెడ్డి పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ



నాగోలు: విద్యార్థులు పాఠాలు శ్రద్ధగా వింటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కొత్తపేట డివిజన్‌ కార్పొరేటర్‌ నాయికోటి పవన్‌కుమార్‌ అన్నారు.డివిజన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆయన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌ బుక్స్‌ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. ప్రైవేట్‌ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన ఉంటుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్‌, హైస్కూల్‌ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, నాయకులు మంచి రాజేష్‌, తోట మహేందర్‌ యాదవ్‌, వెంకట్‌ రెడ్డి, గట్టు మహేష్‌ కుమార్‌ పాల్గొన్నారు.

ట్రేడ్‌ లైసెన్స్‌లు తీసుకోవాలి

ఎల్‌బీనగర్‌: హయత్‌నగర్‌ సర్కిల్‌ పరిధిలోని కమర్షియల్‌ దుకాణాదారులు కచ్చితంగా ట్రేడ్‌ లైసెన్స్‌లు తీసుకోవాలని డీసీ వంశీకృష్ణ అన్నారు. బుధవారం సర్కిల్‌ పరిధిలో నాగోలు, మన్సూరాబాద్‌ డివిజన్లలో ఏఎంసీలు, ట్యాక్స్‌ ఇన్‌స్పెక్టర్లు, బిల్‌ కలెక్టర్లతో కలిసి పలు వ్యాపారుల ట్రేడ్‌ లైసెన్స్‌లను పరిశీలించి మాట్లాడారు. లైసెన్స్‌లు లేని దుకాణాలను సీజ్‌ చేస్తామని హెచ్చరించారు.

స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

చాదర్‌ఘాట్‌: వికలాంగులకు స్థానిక సంస్థల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని వికలాంగుల ప్రాతినిధ్య సాధన సమితి చైర్మన్‌ ఎండీ షఫీ అహ్మద్‌ ఖాన్‌ కోరారు. ఈ మేరకు ఆయన సమితి ప్రతినిధులతో కలిసి బుధవారం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ అంశం అమలవుతుందని ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం లేకుండా రాష్ట్రంలో 25 వేల మంది వికలాంగులకు ప్రజాప్రతినిధులుగా అవకాశం దక్కుతుందని వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో రాజేందర్‌, మల్లికార్జున్‌, శబరి



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న దివ్యాంగులు

చావ్ల, నర్సింహులు, మహేశ్వర్‌, పోచయ్య, వెంకట్‌, సాయి, శ్రీకాంత్‌ రెడ్డి పాల్గొన్నారు.

వికలాంగుల కార్పొరేషన్‌లో ఉద్యోగాలు భర్తీ చేయాలి



డైరెక్టర్‌ శైలజకు వినతిపత్రం ఇస్తున్న దివ్యాంగులు

చాదర్‌ఘాట్‌: దివ్యాంగుల సంక్షేమశాఖ కార్పొరేషన్‌లో ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని సదన పరిరక్షణ సమితి సదనాల విద్యార్థులు బుధవారం మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్‌ శైలజను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్ర శాఖగా కొనసాగించాలని, 33 జిల్లాల్లో ఏడీ ఆఫీసులు తెరవాలని కోరారు. ఓహెచ్‌, రోస్టర్‌ పాయింట్‌ 10 లోపు మార్చుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. డ్రెస్‌కోడ్‌ ఉద్యోగాల్లో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

బోనాలకు ఏర్పాట్లు పూర్తి

ఎల్‌బీనగర్‌: బోనాల సందర్భంగా బీఎన్‌రెడ్డినగర్‌ డివిజన్‌ పరిధిలోని శ్రీదుర్గ పోచమ్మ దేవాలయం భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆలయ చైర్మన్‌ ముద్దగౌని శేఖర్‌గౌడ్‌ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 20న ఉదయం 5గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు మహా నైవేద్యం, మంగళహారతి, రాత్రి 9.30గంటకు బలిహారణ కార్యక్రమం ఉంటుందన్నారు.

పోస్టర్‌ ఆవిష్కరణ



పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న నాయకులు

దిల్‌సుఖ్‌నగర్‌: ఈ నెల 21న జరిగే భీమ్‌ ఆర్మీ ఫార్మేషన్‌ డే విజయవంతం చేయాలని భీమ్‌ ఆర్మీ రాష్ట్ర యూత్‌ ప్రెసిడెంట్‌ నక్క శరత్‌ కుమార్‌ (చరణ్‌) పిలుపునిచ్చారు. బుధవారం ఆర్‌కేపురం డివిజన్‌ ఎన్టీఆర్‌నగర్‌లో భీమ్‌ ఆర్మీ ఫార్మేషన్‌ డే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడపగడపకు విద్యా అనే నినాదంతో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్‌ అధిక ఫీజులను నియంత్రించాలని, అనుమతి లేని పాఠశాలలు, కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌, శ్రీనివాస్‌, హరీష్‌, పాషా, చారి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్‌ డ్రైవ్‌

మలక్‌పేట: మూసారంబాగ్‌లో బుధవారం జీహెచ్‌ఎంసీ అధికారులు పారిశుద్ధ్యంపై చేపట్టిన స్పెషల్‌ డ్రైవ్‌లో కార్పొరేటర్‌ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌, మూసారంబాగ్‌ ప్రాంతాల్లో పేరుకుపోయిన మట్టికుప్పలు, వ్యర్థాలు తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. ఆషాఢమాసం బోనాల సందర్భంగా కాలనీలు, బస్తీలలో చెత్త చెదారం, వ్యర్థాలు లేకుండా శుభ్రం చేయాలన్నారు. శానిటేషన్‌ నిర్వహణలో అవకతవకలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్‌ జవాన్‌ రాజు, రాంకీ ఇన్‌చార్జి దినేష్‌, సూపర్‌వైజర్‌ కళ్యాణ్‌, ఎస్‌ఎఫ్‌ఏలు గణేష్‌, సుభాష్‌, శ్రీనివాస్‌ పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న భాగ్యలక్ష్మి

ఓపెన్‌ నాలాలో రసాయన వ్యర్థాలు చేరనివ్వొద్దు

మన్సూరాబాద్‌: ఆటోనగర్‌ పారిశ్రామిక వాడ నుంచి వచ్చే రసాయనాలు ఓపెన్‌ నాలాలో చేరకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. సౌత్‌ఎండ్‌ పార్కుకాలనీ, డీపీనగర్‌, సెవెన్‌హిల్స్‌కాలనీ, హిమపురికాలనీ, స్వాతిగార్డెన్స్‌ కాలనీవాసులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు.పై కాలనీల నుంచి వచ్చే డ్రైనేజీ మురుగుతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరద కాలువలోకి డ్రైనేజీ మురుగు కలువకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఆరు నెలల పాటు శ్రమించి ఆటోనగర్‌ పారిశ్రామికవాడ నుంచి రసాయన వ్యర్థాలు రాకుండా చర్యలు చేపట్టానని, సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని పేర్కొన్నారు. రసాయన వ్యర్థాలు వరదకాలువల్లోకి చేరుస్తున్న వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరద కాలువను బాక్స్‌టైప్‌ నాలాగా మార్చాలా..? నూతన నాలాను ఏర్పాటు చేయాలా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక అందజేయాలని హయత్‌నగర్‌ సర్కిల్‌ ఈఈ రమేష్‌బాబును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, చిరంజీవి, భాస్కర్‌యాదవ్‌, కత్తుల రాంబాబు, దూగుంట్ల నరేష్‌, రవికుమార్‌, రమేష్‌, అజయ్‌, కిషోర్‌, మాధవరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

బోనాలకు ఆహ్వానం

మన్సూరాబాద్‌: ఆషాఢమాస ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న జరిగే బోనాల ఉత్సవంలో అమ్మవారి ఫలహార బండి ఊరేగింపు ఘనంగా నిర్వహిస్తున్నామని అఖిల భారత యాదవ మహాసభ ఎల్‌బీనగర్‌ యూత్‌ ప్రెసిడెంట్‌ జెనిగే అఖిల్‌ యాదవ్‌ పేర్కొన్నారు. బోనాల ఉత్సవానికి హాజరు కావాలని ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు.